ఎవరైనా మన ఈ ధర్మంలో (ఇస్లాం) భాగం కాని ఏదైనా కొత్త విషయాన్ని ప్రవేశపెడితే, అది తిరస్కరించబడుతుంది

ఉమ్ముల్ మూమినీన్ ఆయిషా రదియల్లాహు అన్హా ఉల్లేఖన, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఎవరైనా మన ఈ ధర్మంలో (ఇస్లాం) భాగం కాని ఏదైనా కొత్త విషయాన్ని ప్రవేశపెడితే, అది తిరస్కరించబడుతుంది." ముస్లింలో నమోదు చేయబడిన
హదీథులో ఇలా ఉన్నది: "మా ఆజ్ఞకు అనుగుణంగా లేని పనిని ఎవరు చేసినా, అది తిరస్కరించబడుతుంది."
[ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు:]

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలుపుతున్నారు: ఎవరైనా ఈ ధర్మములో (ఇస్లాంలో) ఏదైనా కొత్త విషయాన్ని సృష్టించినట్లయితే, లేదా ఖుర్’ఆన్ మరియు సున్నత్’లలో ప్రామాణికము లేని ఏదైనా ఆచరణను ఆచరించినా, అది ఈ ధర్మము యొక్క యజమాని (అల్లాహ్) చే తిరస్కరించబడుతుంది, మరియు ఆయన వద్ద (అల్లాహ్ వద్ద) అది ఆమోదయోగ్యము కాదు.

https://sunnah.global/hadeeth/te/show/66514